**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.05.2018.**

## డయల్ 100 ఫోన్ కాల్ వలన బాల్య వివాహం అడ్డుకున్న విజయవాడ పోలీసులు

ఈ మధ్య కాలంలో ఆత్మహత్యలకు పాల్పడే వారిని, అనుకోని పరిస్థితిలలో ప్రమాదాల భారిన పడిన వ్యక్తులను, ఆపదలో చిక్కుకున్న వ్యక్తులను డయల్ 100కు వచ్చిన కాల్స్ ద్వారా, సంఘటన జరిగిన ప్రదేశానికి అతి తక్కువ సమయంలో చేరుకుని వారిని రక్షించడం జరుగుతోంది. అలాగే ప్రజల నుండి డయల్ 100కు వస్తున్న ఫోన్ కాల్స్‌పై వెంటనే స్పందిస్తూ ట్రాఫిక్ అవాంతరాలను, శాంతి భద్రతల సమస్యలతో పాటు వివిధ సమస్యలను పరిష్కరించడం జరుగుతోంది.

ఈ క్రమంలో 16 సంవత్సరాల మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లు డయల్ 100కు వచ్చిన ఫోన్ కాల్ ద్వారా సంఘటనా ప్రదేశానికి చేరుకున్న విజయవాడ పోలీసులు బాల్య వివాహం అడ్డుకోవడం జరిగింది.

కంకిపాడు మండలం, లాకుల సెంటర్‌కు చెందిన 16 సంవత్సరాల మైనర్ బాలికకు, తోట్లవల్లూరు మండలం, పాములలంక గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడితో వివాహం జరుగుతున్నట్లు ది. 10. 05. 2018న ఉదయం 7. 30 గంటలకు డయల్ 100కు ఫోన్ కాల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది ఆ సమాచారాన్ని వైర్‌లెస్ సెట్ ద్వారా అందరికీ సమాచారం అందించడం జరిగింది. సమాచారం అందుకుని అప్రమత్తమైన తోట్లవల్లూరు పోలీసులుసంఘటనా స్థలానికి చేరుకుని వివాహం జరుగకుండా ఆపడం జరిగింది. అనంతరం మైనర్ బాలిక తల్లిదండ్రులను, వివాహం చేసుకోవడానికి సిద్దపడ్డ యువకుడిని మరియు అతని తల్లిదండ్రులను ఉయ్యూరు ఐ.సి.డి.ఎస్. కార్యాలయానికి కౌన్సిలింగ్‌కు తరలించి బాల్య వివాహాల కారణంగా కలిగే అనార్ధాలను వివరించి అవగాహన కలిగించడం జరిగింది.

డయల్ 100 ఫోన్ కాల్‌ను వలన కేవలం కొద్ది వ్యవధిలోనే సంఘటనా స్థలానికి చేరుకుని బాల్య వివాహాన్ని నిరోధించడంతో కృషి చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది అధికారులను మరియు తోట్లవల్లూరు పోలీసు సిబ్బంది మరియు అధికారులను ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

-- xx --